### ఆత్మ సంబధమైన కట్టడపురాయి నెం. 76

# తెలివితో కూడిన ఆలోచన
# లేక ఆత్మసంబంధమైన ప్రత్యక్షత

(Intellectual Conception or Spiritual Revelation-76)

“ఏలయనగా  మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోనూ ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహముతోనూ పోరాడుచున్నాము.”

ఇప్పుడు, నీకు తెలుసా, యుద్ధములు వెంబడియుద్ధములను, మరియు యుద్ధ వార్తలను కలిగియున్నాము. ఇంకా భూమి నిలబడి యున్నట్లైతే, మనము ఇంక ఎన్నో యుద్ధములను కలిగియుంటాము. కాని ప్రపంచమంతటిలో అక్కడ రెండు శక్తులు మాత్రమే యున్నావని నీవు గ్రహించావా? దేశముల మధ్య మన బేధములన్ని, ఒక్కరి మధ్యయున్న బేధములనీ అది అంత రెండు శక్తులతో కేంద్రీకృతమవుతుంది. అక్కడ రెండే శక్తులున్నాయి. రెండే రాజ్యములున్నాయి. రెండు శక్తులు, రెండు రాజ్యములు. మిగిలినదంతా, చిన్నచిన్న విషయములు. దీనిలో ఏదో ఒక శక్తితో ముడివేయబడియుంటుంది. ఆ శక్తులు దేవుని యొక్క శక్తి మరియు సాతాను శక్తియైయున్నది. ప్రతియుద్ధము, ప్రతి క్రమములేనిది, దారి గుండా వచ్చే సమస్తము అది దేవుని యొక్క శక్తి ద్వారా గాని,లేక సాతాను యొక్క శక్తి ద్వారా గాని నియంత్రణ చేయబడుతుంది.కారణము అక్కడయున్నది ఆ రెండు శక్తులే. అది జీవపు శక్తి మరియు మరణపు శక్తియైయున్నది. ఇప్పుడు, అక్కడ యున్నది, రెండు శక్తులు మాత్రమే.

సాతాను కలిగియున్న శక్తి, వంకరగా చేయబడిన దేవుని శక్తిని వాడు కలిగి యున్నాడు. నిజమైన శక్తికాదు. అది వంకరగా చేయబడిన దేవుని శక్తి, సాతానుడు కలిగియున్న సమస్తమూ మరణము అనగ వంకరగా చేయబడిన జీవము. ఒక అబద్ధము అనగా సత్యము వక్రీకరించబడింది. ఈ రోజున మనము ఇక్కడ కూర్చుని యున్నాము. వాటిలో ఏదో ఒక శక్తి మనలను నియంత్రణ చేస్తుంది. కాబట్టి దుష్టుడుని బయటకు వెళ్ళగొడదాము, ఆకాశములోని నక్షత్రములవలె మన స్థానమును తీసుకొందాము. (2 కొరింధీ 10:3-6). (1)



ఇప్పుడు, గుర్తుంచుకోండి, అక్కడ రెండు మాత్రమే యున్నవి. దీనిని మర్చిపోవద్దు, అక్కడ రెండు శక్తులు మాత్రమే యున్నవి. ఒకటి పరిశుద్ధాత్మ యొక్క ఆత్మ సంబంధమైన శక్తి మరొకటి తెలివితేటల శక్తుద్వారా పనిచేయుచున్న దయ్యము, ఏలయనగా, తెలివితేటలు శక్తులద్వారా, దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా, తెలివితో కూడిన ఆలోచన యందు దేవుని వాక్యములకు వ్యతిరేకముగా హవ్వను నమ్మించు నట్లు చేయుట ద్వారా. ఏదెనా తోటలో అక్కడే వాడు ప్రవేశించాడు (ఆది 3 1-7), అది ఎంత తేటగా యుండాలో అంత తేటగా యున్నది, పిల్లలు కూడా దానిని అర్ధము చేసికొనగలరు చూడండి? అది క్రింద వరకు, అది అలాగునే యుండి యున్నది.

ఇప్పుడు అదే విషయాన్ని మనము చూస్తాము, బైబిలు ఏమి చెప్పుతుందో లెక్క చేయని, తెలివితో కూడిన శక్తి సంఘముల మధ్య అల్లుకొనుచున్నది, మరియు అది ప్రపంచ ఐక్య సంఘముల యొక్క శిరస్సును పైకి లేపియున్నది. వారు తమ సొంత పద్ధతిని కలిగియున్నారు. అది బైబిలు చెప్పియున్నది కాదు. అది సంఘము చెప్పి యున్నది. చివరికి ప్రొటెస్టంట్ వారు, వారి చిన్న గుంపులలో సహితము దానిలోనికి తిన్నగాఅల్లుకొనబడ్డారు.” బాగున్నది, నిశ్చయముగా బాగుంది, అది దానిని చెబుతుందని నాకు తెలుసు కాని నేను మీకు చెపుతాను, ఆ రోజులు గతించి పోయినవి.”(2)

“పైకి భక్తిగలవారివలె యుండియు దాని శక్తిని ఆశ్రయించనివారు. వాక్య ప్రత్యక్షతా శక్తిని త్రోసివేయ చున్నారు”. (2 తిమోతి 3:1-5) (3)

జ్ఞానయుక్తమైన భాగము పరిపూర్ణముగా కనబడుతుంది, మరియు అది పరిపూర్ణమైనది. అది ఖచ్చితముగా కాని పరిపూర్ణము, అయితే అది సాతాను యొక్క ప్రేరేపణమైయున్నది. (2)

“తెలివితేటలతో కూడిన శక్తిని వారికి ఇమ్మని దేవుడు చెప్పలేదు కాని ఆయన అన్నాడు మీరు పై నుండి శక్తిని పొందుతారు ” (అ॥కా॥ 1:8-9, లూకా 24:48-49) కానీ మనము దానినుండిదూరముగా వెళ్ళుచున్నాము. (4)

ఈ రోజున మన ఉజ్జీవములతో వచ్చిన చిక్కు అదియే. అది కేవలము తెలివితో కూడిన విశ్వాసము నొద్దకే ప్రజలు తేబడుచున్నారు. తెలివితేటలతో కూడిన విశ్వాసము నుంది, వారు ఇంకా కొంచెము లోతుకు వెళ్ళనిచ్చినట్టైతే, చివరకు అది వారి ఆత్మలోనికి వెళుతుంది, అది నిలబడుతుంది. (రోమా 10:8-13 )ఆ కారణమును బట్టియే ఎనబైశాతము లేక తొంభైశాతము మంది ఉజ్జీవ కూటములలో మార్పు చెందినవారు ఆరునెలలు వెళ్లి పోకముందే వారు వెళ్ళిపోతున్నారు దానికి కారణము వారు కేవలము తెలివితేటలతో కూడిన ఆలోచనను కలిగియున్నారు.

కాని దేవుని యొక్క ఆత్మద్వారా తిరిగి జన్మించే అనుభవముగా అది మారినపుడు, అది నిత్యత్వముతో లంగరువేయబడుతుంది (యోహాను 3:3-8),(5)

ఇప్పుడు, దీనిని మాట్లాడుచుండగా, అక్కడ రెండు రకములైన క్రైస్తవ్యము లున్నవి. అది వింతగా కనబడుచున్నది, కాని రెండు రకములైనవి అని నేను చెప్పను ఒకే క్రైస్తవ్యము, కాని దానిలోని రెండు దశలు, వాటిలో ఒకటి దేవుడు వాక్యములో ఏమి చెప్పాడో యేసుక్రీస్తును గూర్చి జ్ఞానము ద్వారా, లేక తెలివితో కూడిన ఆలోచన ద్వారా తెలిసికొనుట, మరియు మరొకటి దేవుడు మానవ హృదయములోనికి ఇచ్చిన ప్రయోగాత్మకమైన అనుభవము (రోమా 10:10)

ఒకటి తెలివితేటలతో ఆకలిగొనుట, అతడు దేవునిలో విందుచేస్తున్నాడు. కాని అతని విందు దేవునిని పట్టుకొనలేక పోవుతున్నది. (తె॥త॥ దారుడు), మరొకరు ఎల్లవేళలా విజయమును కలిగియున్నట్లుగా కనబడుచున్నది. (1 యోహాను 5:4), వారిని ఏదియు అక్కడ బాధించలేదు (రోమా 8:35-39), వారు ఉండవలసినంత దృఢముగా లంగరు వేయబడి యన్నారు. ఏ శ్రమలు, ఏ తుఫానులు వారిని ఎంత మాత్రము బాధించలేవు. కాని అక్కడ క్రైస్తవ్యులైన వారిని గూర్చి ఒక్కటి యున్నది. అదేమనగా వారు దేవుని కొరకు జీవించుటకు ప్రయత్నించుచున్నారు. ఆ విధమైన క్రైస్తవులను నేను మెచ్చుకొంటాను. "ప్రభువా," ఈ ప్రజలు ఎంతో బ్రతిమాలుకున్నారు. అయునను వారు దానిని పొందుటలో తప్పిపోవుచున్నారు?" అని నేను అనేకసార్లు ఆశ్చర్యపోతాను.



కాని ఇప్పుడు, ఆ ప్రజలు యొక్క ఆకలిని చూసినపుడు, ఇంకను వారు వారు దానిని అందుకొనలేక పోవుచున్నారు. మన బోధకులు మరియు పాఠశాలలు, ఎంతో వేదాంతమును ప్రజలకు చెప్పుతూ లోనికి తెచ్చియున్నారు. బాగుంది, నీవు కేకలు వేయని కారణమును బట్టి, నీవు భాషలు మాట్లాడని కారణమును బట్టి, లేక ఇలాంటి వరములను నీవు కలిగియుండనందున; నేను దానిలో దేనికి వ్యతిరేకముగా మాట్లాడను; కాని మొత్తానికి, ఈ ప్రజలలో నీవు కనుగొనేదేమంటే, వారు ఇంకనూ తప్పక యుండవలసిన వ్యక్తిగా కనబడుటలేదు. ఇప్పుడు అది సత్యమని మనకు తెలుసు. నాకై నేను అనేకసార్లు ఆశ్చర్యపడ్డాను. ఆ విధమైన పరిస్థితిలోయున్న మనిషికి ఏమి జరిగించబడవలసి యుంటుంది, కాబట్టి దానిని వాక్యములో ఎంతో సామాన్యముగా కనుగొంటాము, మనము దానిని వివరించుటకు ప్రయత్నము చేస్తున్నాము. ఇప్పుడు దానిని చేయటకు గాను, తెలివితో కూడిన మనస్సు మరియు హృదయ భాగమును చూసిన తరువాత, అది హృదయములో యున్నది....

ఇప్పుడు, రెండు వేర్వేరు మానసిక సామర్థ్యములున్నవి. ఒకటి అది నీ తలలోని మెదడు ద్వారా కలిగియున్నది, మరియు మరొకటి నీ హృదయములో నడిచేది అది నీ ఆత్మ అని పిలవబడుతుంది, మరియు మరొకటి నీ హృదయము. ఇప్పుడు, అవి ఎంతో ఒకదానితో ఒకటి అనేకసార్లు అసమ్మతిగా యుంటాయి. నీ తల ఏదైనా చెప్పినపుడు, అది సరియైనది కాదేమైనని ఆశ్చర్యపడుతుంది. కాని అది ఆత్మలోనికి వచ్చినపుడు, నీ తల తగ్గి వెనుకకు అడుగువేస్తుంది (రోమా7:14-25).

అక్కడ అవి సంభవించ బోవుచున్నవని నీవు ఎరిగియున్న సంగతులు నీకు సంభవించి యున్నవి. అయినను ఎందుకో నీవు వాటిని వివరించలేవు. మరియు అక్కడ ఏ కారణము లేదు; ఇంకనూ, నీవు దానిని బయటకు వివరించలేవు, నీవు దానిని చక్కగా అంగీకరించావు. మరియు అది ఆ మార్గములో సంభవించియున్నది అప్పుడే ఏదో లోపల సంభవించియున్నది.

హృదయము దేవుని యొక్క నివాస స్థలమైయున్నది. పాత నిబంధనలో దేవుడు మందనము పై ఆయన మహిమలో జీవించియున్నాడు (2 దిన 5:11-14), హృదయమే మందసము. దేవుడు జీవించేది. తలలో కాదు; కాని హృదయములో

(ఎఫెసీ 1:15-19), దేవుడు వేదాంతము ద్వారా తెలియపర్చబడదు; మానసిక ఆలోచన ద్వారా దేవుడు తెలియ పర్చబడడు. కాని దేవుడు పాతకాలపు పద్ధతి ద్వారా, మానవ హృదయము శుద్ధిచేయబడి, తిరిగి జన్మించుట ద్వారా దేవుడు తెలియ పర్చబడతాడు (2 కొరింధీ 3:11-18).

అయినను స్త్రీ పురుషులు మంచి జీవితాన్ని జీవిస్తారు, మరియు మానసిక ఆలోచనతో దేవుని ప్రేమిస్తారు. దాని నిజముగా దాగుచోటు హృదయమైయున్నది. క్రీస్తుతో దాచబడుట (కొలస్సీ 3:1-41 పరిశుద్ధాత్మయైన క్రీస్తు, నీ హృదయమైయున్నది. లోనికి వచ్చినపుడు, నీవు నీ స్వభావము కలిగియున్నప్పుడు కూడా ఆయన నీలో యుంటాడు, మరియు తన సొంత చిత్తప్రకారము తన సొంత జీవితాన్ని నీ ద్వారా జీవిస్తాడు (కొలస్సీ 1:26-29). హల్లెలూయా!

నీవు ఎంతగా లోపర్చబద్దావంటే, క్రీస్తు తనకు ఇష్టమైన మాటలను ఆయన మాట్లాడతారు. మీ. ద్వారా ఆయన కిష్టమైన తలంపులను ఆయన తలంచుతాడు. ఆయనకు ఇష్టమైన కార్యమును నీ ద్వారా చేస్తారు. నీవు లోపర్చబడినవాడవై విశ్రమించుచున్నావు.

ప్రతిష్ఠించబడిన ఒక క్రైస్తవుని యొక్క ఎలాంటి రమ్యమైన చిత్రము లోపర్చబడిన వాడు క్రీస్తు అతని గుండా పని చేయుచున్నాడు..

పౌలు అన్నాడు. "నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తు, చావైతే లాభము" (ఫిలిప్పీ 1:21). ఒకరు. జీవించు వాడను నేను కాదు, క్రీస్తు నా యందు జీవించుచున్నాడు." (గలతీ 2:19-20). లోపర్చబడిన వ్యక్తి ఆత్మలో క్రీస్తు జీవించుచున్నాడు. క్రీస్తు అతని పెదవుల గుండా మాట్లాడును, అతని మనస్సుగుండా ఆలోచించును, అతని కన్నుల గుండా చూచును అతని స్వభావము గుండా పనిచేయును. హల్లెలూయా!

అప్పుడు లోక సంభంధమైన కార్యములు గతించిపోయినవి. అతడు ఎల్లవేళలా తియ్యగా, రమ్యముగా కాక అది ఇంకా మరొకటిగా ఎలాగుంటుంది? క్రీస్తు నియంత్రణను కలిగియున్నాడు. ఆమేన్. నీవు దానిని చూస్తావా? అది అదేయైయున్నది. అది నీలోని క్రీస్తుయై యున్నారు. నీలోని క్రీస్తు. (6)



ఈరోజున నేను ఆశ్వర్యపోతాను ఎల్లప్పుడు ఆశ్చర్యపోవుచునే యున్నాను, ఎందుకనగా ఒక చిన్న శ్రమ రాగానే, వారు త్రోవప్రక్కన పడిపోతారు. అది చూపేది ఏమనగా అది క్రీస్తును గూర్చి వారి యొక్క తెలివితేటలతో కూడిన ఆలోచనయైయున్నది. (నిజమైన విశ్వాసము కాదు, తె॥తు॥ దారుదు), ఆ కారణమును బట్టియే అనేక మంది ఈరోజున గట్టిగా పట్టుకొనుట లేదు. కారణమేమనగా అది తెలివితేటలతో కూడిన ఆలోచన, తెలివితేటలతో నీవు నమ్ముతావు, కాని అది ఇంకా దానికంటే ముందుకు వెళ్ళుతుంది క్రీస్తును అంగీకరించుట అనగా క్రీస్తు యొక్క వ్యక్తిత్వాన్ని అంగీకరించుట.

మనలో అనేక మంది సిద్ధాంతములను నేర్చుకొనుట ద్వారా, క్రైస్తవ మతమును అంగీకరిస్తారు. మరికొందరు బాప్తిస్మము యొక్క సిద్ధాంతముపై క్రైస్తవ్యమును అంగీకరిస్తారు. మరికొందరు ఏదో కొంత ఉద్రేకమును వారు ఉత్పత్తి చేసినందు వలన, అది కేకలు వేయటం, ఆత్మలో నాట్యము చేయటం, భాషలతో మాట్లాడటం, లేక ఏదో అద్భుతమైన వరమును కనపరచుట ద్వారా అంగీకరిస్తారు. అవన్నియూ వాటివాటి స్థానములో మంచివే, కాని క్రీస్తును అంగీకరించుట అనగా, క్రీస్తు యొక్క వ్యక్తిత్వమును అంగీకరించుటయే, దాని తరువాత ఈ ఇతర కార్యములన్నియూ వాటివాటి వరుసలో పడతాయి. (7)

కాబట్టి నీవు బైబిలు నుండి ఒక మానసిక ఆలోచన మాత్రమే పొందినట్లైతే, నీవు ఇలా అంటే, "బాగుంది, నేను దానిని చదువుచున్నందున దానిని నమ్ముతాను." నీ హృదయము ద్వారా దేవుడు తప్పక దానిని బయలుపర్చవలెను. పరిశుద్ధాత్మ ద్వారానే తప్ప, ఏ మనిషి యేసును క్రీస్తు అని పిలవలేదు. (1) (కొరింధీ 12:1-3) పరిశుద్ధాత్ముడు హృదయముతో పని చేస్తాడు. కాబట్టి ఒక మనిషి తన హృదయము) నుండి నమ్మి యున్నట్లైతే (రోమా 10:8-10), అతడు దానిని పరీక్షకు పెట్టుటకు భయపడడు. కాని నీవు మానసికముగా యుంటే, నీవు దానితో తర్కము చేసి, ఇలా అంటావు. సరే, నేను దానిని చేయలేకపోయాను. వారు దానిని చేయవచ్చు; వీళ్ళు దానిని చేయగలరు. ఆమె బాగుపడగలదు, కాని నా గురించి నాకు తెలియదు. కాని నీవు నిజముగా నీ విశ్వాసమును దేవుని యొక్క నిత్యమైన వాక్యముపై ఆధారము

చేసుకొన్నట్టైతే, మరియు అది నీ అంతరంగములో యున్నట్టైతే, వేధించే దయ్యములన్నీ నిన్ను కదిలించలేవు. లేదండి, నీవు తప్పక అక్కడ నిలబడి యుండవలసి యున్నది. (8)

పరిశుద్ధాత్ముడు బైబిలును వ్రాసియున్నాడు. (2 పేతురు 1:20-21, 2తిమోతి 3:16-17), మరియు అది ఏ విధానములో వ్రాయబడియున్నదనగా, ఒక మనిషి తన మానసిక ఆలోచనతో, అది ఏమైయున్నదో అది గ్రహించే మార్గమే అక్కడ లేదు. నీవు ఎంత బాగుగా దానిని వ్రాసుకొన్నప్పటికి, నీవు దానిని ఎంత చక్కగా ఏకముగా యుంచినప్పటికి లెక్కకాదు, దాని యొక్క ప్రారంభమే పొరపాటు పొరపాటైయున్నది. చూడండి? కారణమేమనగా అది జ్ఞానముగల వారి నుండి తెలివిగల వారి నుండి, దానిని ఆయన దాచియున్నాడు. మరియు అది ఒక ఆత్మ సంభంధమైన ప్రత్యక్షత యైయున్నది (మత్తయి 11:25-26).

మన ప్రభువు దినములలో యున్న పరిసయ్యులు మరియు సద్దూకయ్యులను చూడండి, క్రీస్తు ఎలా వస్తాడో ఆ సమస్తమును గూర్చి చుక్క వరకు, వారు ఎలా సరిగ్గా భావించియున్నారో, మరియు ఆయన "వచ్చినపుడు ఆయన దేవుడైయున్నాడని చూపుటకు, వారు భావించిన దానికి వ్యతిరేకముగా (ఇటుది అటు, అటుది ఇటుగా) వచ్చియున్నాడు. ఆయన లేఖనమునకు వ్యతిరేకముగా రాలేదు. కాని లేఖనమును గూర్చి వారి ఆలోచనకు భిన్నముగా ఆయన వచ్చియున్నాడు. ఖచ్చితముగా లేఖనములు చెప్పియున్నట్లుగానే ఆయన వచ్చియున్నాడు. (9)

ఇప్పుడు, యేసు రూపాంతరపు కొండమీద నుండి క్రిందికి దిగివచ్చినపుడు అన్నాడు. "మనుష్య కుమారుడు ఎవడని మనుష్యులు చెప్పుకొనుచున్నరు?" (మత్తయి 16:13-20). వారిలో కొందరు అన్నారు. బాగుంది, నీవు మోషేవు మరికొందరు నీవు ఏలీయావు, మరికొందరు

ఒక ప్రవక్త అన్నారు."
ఆయన అన్నాడు, "అయితే నేను ఎవరనని మీరు చెప్పుతారు?
పేతురు అన్నాడు. "నీవు సజీవుడమైన దేవుని కుమారుడవగు క్రీస్తువు.".



ఆయన పేతురు వైపు తిరిగి అన్నాడు. "సీయోను బర్‌యోనా నీవు ధన్యుడవు (మరొక మాటలో యోనా కుమారుడవు), కారణము రక్త మాంసములు నీకు దానిని బయలు పర్చలేదు. ఏదైనా చదువుట ద్వారా నీవు ఎన్నడూ దానిని నేర్చుకొనలేదు. ఏ వేధాంత పాఠశాలలో నీవు దానిని ఎన్నడూ నేర్చుకొనలేవు. నీవు ఏ విధమైన స్కాలర్ షిప్ ద్వారా ఎన్నడూ దానిని నేర్చుకొనలేదు. చూడండి? రక్తమాంసములు నీకు దానిని ఎన్నడూ బయలు పర్చలేదు, కాని పరలోకమందున్న నా తండ్రియే దానిని నీకు బయలు పర్చాడు. నేను అంటాను, "నీవు పేతురువు. మరియు ఈ బండమీద..." ఏమిటి? యేసే క్రీస్తుయై యున్నాడనే ఆత్మ సంభంధమైన ప్రత్యక్షత మీద, మానసికమైన ఆలోచన మీద కాదు, కాని ఆత్మ సంభంధమైన ప్రత్యక్షత మీద.

అది ఏమైయున్నది? ఒక ప్రత్యక్షత, విశ్వాసమనగా ఏమిటి? దేవుడే, ఆత్మ ద్వారా, ఆయన ఏమి చేయబోవుచున్నాడో లేక ఆయన ఏమి వాగ్ధానము చేశాడో దానిని బయలు పరుచుటయైయున్నది.

ఇప్పుడు, నీవు కేవలము వినగలగినట్టైతే, "వినుటవలస విశ్వాసము కలుగును." (రోమా 10:17) వినుట మాత్రమే విశ్వాసము కాదు ఒక రొట్టె 25 పైసలకు కొనబడుతుంది అని అనుకొందాము 25 పైసలు రొట్టె కాదు చూడండి? వాక్యమును వినుట ద్వారా మాత్రమే, అది విశ్వాసమును ఉత్పత్తి చేస్తుంది. అయితే, "విశ్వాసమనునది నిరీక్షించబడు వాటి యొక్క నిజస్వరూపమును అదృశ్యమైనవి వున్నవనుటకు ఋజువైయున్నది." (హెబ్రీ 11:1). అలాగైతే మీరు చూడండి, నీవు వాక్యమును వింటావు అది సత్యమైయున్నదని దేవుడు నీకు బయలుపర్చాడు మరియు ఆత్మ "ద్వారా సత్యము బయలు పర్చబడింది. దేవుని పట్ల నీ విశ్వాసమును నిర్ధారించింది. నీకు అర్ధమైనదా? (11)

కాబట్టి, ఏ మనిషియు జ్ఞానయుక్తమైన ఆలోచన ద్వారా, యేసే క్రీస్తని పిలవలేడు (1 కొరింధీ 12:3). కారణము అతడి పాపములకు చింతించి వచ్చి అతడు పశ్చాత్తాప పడినందువలన, ఏ మనిషియు యేసే, క్రీస్తని పిలవలేడు. "ఈ బండమీద నా సంఘమును కట్టుదును, మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట ఎన్నడూ నిలువనేరవు." (మత్తయి 16:18). అక్కడే ప్రత్యక్షతయున్నది. ఆయన దేనిమీద తన సంఘమును నిర్మించియున్నాడో, అది అక్కడేయున్నది. (11)

నీవు మరియు నేను వట్టివారమని గ్రహించిన వెంటనే, అంతే త్వరగా దేవుడు మనతో పనిచేయుటకు రాగలడు (1 కొరింథీ 1:26-28) మనము దాని నుండి జ్ఞానయుక్తమైన ఆలోచనలను పొంది ఇలా చెపితే, "దేవా, నేను నమ్ముచున్నాను. నా అవిశ్వాసమును క్షమించుము." (మార్కు 9:24) అది అంతే వాక్యము ఆ రీతిగా చెప్పియున్నట్లయితే అప్పుడది సత్యమైయున్నది. దేవుడు ఆయన వాక్యము వెనుక యున్నాడు. ఆయన ఆయన వాక్యంలో ఉన్నాడు, మరియు ఆయన వాక్యములో ఉన్నాడు.

కానీ చూడండి, ఆయన దేవుడైయున్నాడని రుజువు చేయుటకు ఆయన శూన్యమైన దానిని ఏదో తీసుకొనియున్నాడు. అదేమనగా ఏమిలేని దానిలో నుండి ఆయన ఏదైనా చేయగలడు (2)

ఇప్పుడు గమనించండి, క్రీస్తు యొక్క శరీరము కేవలము తెలివి ద్వారా వేదాంతం ద్వారా మానసిన ఆలోచన ద్వారా నియంత్రణ చేయబడవలసి యున్నట్లయితే అప్పుడు మనము సంపూర్ణంగా మానవుని 'యొక్క జ్ఞానయుక్తమైన తెలివి మీద ఆధారపడుచున్నాము.

ఇప్పుడు, ఇప్పుడు మీరు దీనిని గ్రహించాలని ఎన్నడూ దీనిని జారిపోనియ్య వద్దని నేను కోరుచున్నాను. మనకు కేవలము మనిషి యొక్క జ్ఞానయుక్తమైన ఆలోచనలు అవసరమై యున్నట్లయితే అప్పుడు మనకు పరిశుద్ధాత్ముడు అవసరం లేదు, సంఘము తెలివితేటలు ద్వారా పాలించబడవలసి యున్నట్లయితే, విద్యా ప్రణాళికలు, మరియు మానవుని తెలివితేటలు మీద అప్పుడు మనకు పరిశుద్ధాత్ముడు అవసరం లేదు. ఒకవేళ పరిశుద్ధాత్మ ద్వారా అది నడుపబడవలసి యున్నట్లయితే అప్పుడు మనకు తెలివితేటలు అవసరం లేదు. అవి వాటిలో యిది గానీ లేక అదిగానీ అయ్యుండాలి. (13)

కానీ సోదరుడా అది తెలివితేటలు కంటే ఎంతో ఎక్కువగా ఉన్నది, అది దానికి మీదుగా పోతుంది. అది నిజమైన ఒక జన్మలోనికి వెళ్ళుతుంది. ఒక మానసిక ఆలోచన, లేక ఒక ఉద్రేకపు పని కాదు, ఒక జన్మ, ఒక అనుభవమై యున్నది. (1పేతురు 1:23; యోహాను 3:3-8), ఏదో తిన్నగా హృదయములోనికి



అంతరంగములోనికి వెళ్ళి అంతరంగములోని అంతరంగమును మార్చివేస్తుంది, అది నీవు చేయు కార్యములను నీ ద్వారా చేయిస్తుంది. అది ప్రేమింపబడని వారిని నీవు ప్రేమించునట్లు చేస్తుంది. (మత్తయి 5-43-48). నీవెన్నడైనా ప్రవర్తించి యున్నదానికంటే అది నిన్ను భిన్నముగా ప్రవర్తించునట్లు చేస్తుంది. మరియు పరిస్థితులు మారినపుడు అది నీ యొక్క లంగరైయున్నది. నీవు ఆశ్చర్యపోవలసిన పనిలేదు. "నేను దానిని చేయగలనా?" "ఓ!, లేదు అది నేను చేయగలనా అనేది కాదు. అది యిదివరకే? నీ కొరకు తయారుచేయబడిన నాలోని క్రీస్తు తనకై తానుగా దాన్ని చేసియున్నాడు. నేను కేవలము ఆయన లంగరుయందు మాత్రమే నమ్మిక యుంచుతాను. ఎలాంటి ఒక అద్భుతమైన సంగతి! (14)

'నీవు ఏమి ఆలోచిస్తున్నావో దానిని నిరాకరించుము (లూకా 9:23) నీ మానసికమైన ఆలోచనను నిరాకరించుము, సరిగ్గా దేవుని వ్యాకము ఏది సత్యమని చెప్పుచున్నదో దానిని నమ్మి, దానితో ముందుకు సాగిపొమ్ము! ముందుకు వెళుతూనే యుండుము! ఇంకా రోగిగా మారినా, ముందుకు వెళుతూనే యుండుము, సరిగ్గా ముందుకు వెళుతూనే యుండుము! కొద్ది సమయము తరువాత, నీవు అడ్డములను విరుగగొడతావు. అప్పుడు నీవు స్వతంత్రుడవవుతావు! అప్పుడు నీవు ఆయనను చూడగలవు; తరువాత ఆయన తన్ను తాను నీకు బయలు పర్చుకొంటాడు. అప్పుడు నీకు వాగ్దానము చేసిన కుమారుడు, నీకు యదార్థముగా యుంటాడు. నీవు దానిని నమ్ముతావా? (15).

దేవుడు తన యొక్క ప్రణాళికను ఏదెను తోటలో సిద్ధము చేశాడు. అక్కడే ఆయన మనిషిని కలుసుకొనేవాడు, మరియు అది తెలివితో కూడిన గ్రహింపుమీద కాదు, అది అలాగున యైయుంటే, హవ్వ ఆయన యొక్క ప్రణాళిక యొక్క ఖచ్చితమైన వరసలో యుండేది. కాని మనకు తెలుసు అదే మనగా సాతాను యొక్క తెలివితో కూడిన ఆలోచనను అంగీకరించింది. "నిశ్చయముగా, దేవుడు మిమ్మును చంపదు, (తె॥తు॥ దారుడు). (ఆది 3:1-7), కాని ఆయన వారిని చంపుతానన్నాడు? కాబట్టి అప్పుడు ఆయన విమోచనా స్థలమును ఎన్నుకొన్నాడు. అది రక్తము ద్వారా యై యున్నది. మరియు తెలివితో కూడిన ఆలోచన ద్వారా కాదు. (16)

హేబెలు అంత భక్తిగలవాడుగా కయీను కూడా సరిగ్గా యుండలేదా? హేబెలు అర్పించునట్లుగానే కయీను కూడా దేవునికి అర్పణను అంగీకరించలేదా? కయీను కూడా మోకరించి సరిగ్గా హేబెలు వలె దేవునిని ఆరాధించలేదా? హేబెలు వలె కయీను కూడా దేవునికి అర్పణ ఇవ్వలేదా? కాని ఒకరు తెలివితో కూడిన ఆలోచన ద్వారా వచ్చారు. అతడు పొలములోని పండ్లను మరియు పుష్పములను తెచ్చాడు మరియు అతని బలిపీఠమును అందముగా తయారు చేశాడు. జ్ఞాన యుక్తమైనది.

కాని హేబెలు, ఒక గొర్రెపిల్లను ఎన్నుకొన్నాడు, ఏలయనగా అది రక్తమై యున్నది. అది జీవమును తీసుకొన్నది మరియు అతడు ఒక బండ యొద్దకు దానిని లాగుకొని వెళ్ళి అది రక్తము కార్చి చనిపోవు వరకు దానిగొంతును బండకు వేసి కోశాడు. దేవుడున్నాడు, "అది నీతిమంతుడైన హేబెలు." (ఆది 4:1-8), అది నిజము. అది అతనియొద్దకు ఎలా వచ్చింది? ప్రత్యక్షత ద్వారా, తెలివి ద్వారా కాదు అతని హృదయము ద్వారా అతడు దానిని ఎరిగియున్నాడు.

యేసు అన్నాడు, "ఈ బండమీద నా సంఘమును కడతాను, మరియు పాతళలోక ద్వారములు "దాని యెదుట నిలబడనేరవు." ఆత్మ సంబంధమైన ప్రత్యక్షత, ఆత్మ సంబంధమైన ఆలోచన. మనిషి పై వేషాన్ని చూస్తాడు, కాని దేవుడు హృదయమును చూస్తాడు." అని లేఖనము చెప్తుతుంది (1 సమూ 16:7). (17)

కాబట్టి, ఏదో మెరుగుచేయటం, సంఘములో చేరటం, అలాటిది ఎన్నో చేయటం, ఎన్నో పుస్తకములు వాటి గ్రంధకర్తలను గూర్చి చదవటం, దానిని భావము నీవు మార్పుచెందావని కాదు. కారణమేమనగా అది ఎక్కడో దేవుడు యున్నాడని నీకు తెలియచేయు ఆలోచన యైయుననది. కాని నీవు తెలివితో కూడిన మనసును కలిగి యున్నావు. కాని ఇంతకూ నీవు ఒక క్రైస్తవుడివి కాదు నిజానికి నీవు వ్యక్తిగతముగా క్రీస్తును తాకనంత వరకు అప్పుడు అది నీ హృదయమును నీ స్వభావమును మార్చి వేస్తుంది. అప్పుడు నీవు ఒక దేవుని బిడ్డవవుతావు, మరియు పాతవి గతించినవి అన్నీయూ తిరిగి క్రొత్తవైనవి (2 కొరింధీ 5:17, గలతీ 6:15-16)

ఒక్కసారి ఈ గదిలోనికి ఆ విశ్వాసము రాగానే, దీనిని ఇక్కడ ఏమాత్రము ప్రశ్నవేయడు, అది పరిపూర్ణముగా ఒక సత్యమైయున్నది, మరియు అది ప్రతి దేవుని మాటతో సమ్మతిస్తుంది.



ఆ కారణమును బట్టియే, ప్రజలు వారు తప్పక వారు పొందవలసిన దానిని పొందరు, అది వారికి ఒక దేవుని గూర్చిన మానసిక ఆలోచనయై యుంటుంది. కాని మానసిక ఆలోచన మానసిక విశ్వాసము ద్వారా ఆయనను నమ్ముతుంది, కాని అది దానిని చేయలేదు. అది తప్పక తిరిగి జన్మించిన విశ్వసముగా యుండాలి (1 పేతురు 1:22-23). నీ విశ్వాసము ఇక్కడ ఈ గదిలోనికి తేబడినపుడు, అది ఎలా కనబడినప్పటికి లెక్కకాదు, కాని విశ్వాసము అది అలాగునే యున్నదని చెప్తుతుంది. (19)

ఇప్పుడు, నీవు మానసిక ఆలోచన ద్వారా దానిని వ్యక్తపర్చగలవు కాని అది ఒక నిజమైన ప్రత్యక్షతయై యున్నట్లైతే, అది సంభవించకముందే నీవు దానిని చూశావు. మరియు దానిని వాక్యరూపములో వ్యక్తపర్చుము అప్పుడు ఆ వాక్యము దానిని పట్టుకొని పదార్ధముగా మారుతుంది, ఒక ఆలోచన వ్యక్తపర్చబడింది. నీ మనస్సు మరియు నీ హృదయము ఆలాగునయున్నట్లైతే, మరియు దేవుని యొక్క ఆత్మతో నింపబడియున్న అప్పుడు చివరకు నీ తలంపులు ఆయన యొక్క తలంపులుగా మారతాయి... ఆమెన్. అక్కడే నీవున్నావు. నీ మనస్సు, నీ నడిపింపు, నీ నడుపుదల, తిన్నని స్థలముగా మారినపుడు, లేక అది పరిశుద్ధాత్మ యొక్క తిన్నని ప్రేరణగా యున్నపుడు, అది నీ మర్త్యమైన జీవిని కదుపుతున్నప్పుడు... ఓ, అయ్యో.

మనము తప్పక ఎలాటి శ్రేణి ప్రజలముగా యుండాలి? పరిశుద్ధాత్ముడే నీలో ఎంతగానో మూర్తీభవించినపుడు లేక అధికారము నిచ్చినపుడు, అప్పుడు నీవు నీ యొక్క సొంత తలంపులను వాడవు, నీ సొంత మనస్సును వాడవు, నీ సొంత ఉద్దేశ్యమును వాడవు, కాని పరిశుద్ధాత్ముడు నిన్ను ఎంతగా నిర్మించియున్నాడనగా, చివరకు నీ తలంపులు మరియు జీవి దేవుని ఆత్మనే దానికై అది నీ గుండా వ్యక్తపర్చుతుంది. మనము ఏ రకమైన సంఘముగా యుండవలసియున్నాము?.

మనము ఏ రకమైనా ప్రజలుగా యుండాలి? మనము దేవుని యొక్క సన్నిధితో ఎంతో నింపబడి యున్నట్లైతే ఎందుకు అప్పుడు నీ సొంత మనసును సహితము నీవు వాడవు, కనీసము నీ సొంత తలంపులను వాడవు, కనీసము నీ సొంతమైన దేదియు ప్రత్యామ్నాయముగా వాడవు, కాని సరిగ్గా ఆత్మ ద్వారా నడిపించ బడతావు...? (20)

చూడు నీలోని క్రీస్తు, నీ జీవిత కేంద్రము యొక్క ప్రత్యక్షతగా నీలో ఆయనను చేసికొనును. చూడండి? నీలోని క్రీస్తు జీవము. ఆయనను ప్రత్యక్షత యొక్క కేంద్రముగా చేయును. బైబిలులోని క్రీస్తు, బైబిలును క్రీస్తుయొక్క సంపూర్ణమైన ప్రత్యక్షతగా చేయును. నీలోని క్రీస్తు. మొత్తానికి నిన్ను సంపూర్ణ ప్రత్యక్షతగా చేయును, చూడండి, దేవుడు ఏమి చేయుటకు ప్రయత్నము చేస్తున్నాడు?

అలాగైతే క్రొత్తజన్మ అనగా ఏమిటి? నీవంటావు, "మంచిది, బ్రెన్హాం సోదరుడా, క్రొత్త జన్మ అనగా ఏమిటి?" అది యేసుక్రీస్తు నీకు వ్యక్తిగతముగా ఇచ్చు ప్రత్యక్షతయై యున్నది (కొలస్సీ 1:26-28). ఆమెన్ చూడండి? నీవు ఒక సంఘములో చేరుటకాదు.

కరచాలనము చేయుట కాదు, ఏదో భిన్నమైన దానిని నీవు చేయుటకాదు, నీవు ఒక సిద్ధాంతమును వల్లించుట కాదు, లేక ఒక ఆజ్ఞల పట్టిక ద్వారా నేను జీవిస్తానని నీవు వాగ్దానము చేయుట కాదు. కాని క్రీస్తు, బైబిలు, ఆయన వాక్యమై యున్నాడు. అదే నీకు బయలు పర్చబడింది. ఎవరు ఏమి చెప్పినప్పటికి లెక్కకాదు, ఏది సంభవించినప్పటికి లెక్కకాదు, అది క్రీస్తుయై యున్నారు, అది పాస్టరాదు, యాజకుడుకాదు, అది ఏమైయున్నప్పటికి అది నీలోని క్రీస్తుయై యున్నాడు. సంఘము దేనిపై నిర్మించబడియున్నదో అదే ప్రత్యక్షతయైయున్నది (మత్తయి 16:17-18).

నీవంటావు, బాగుంది, నేను ఒక లూథరను, నేను ఒక బాప్టిష్టును, నేను ఒక ప్రెస్బిటేరియను," అది ఏమీ దేవునికి ఒక్క భావము కాదు, కనీసము నీ వ్రేలితో చిటికేయుట కాదు.

అది ఏమైయున్నది? అది క్రీస్తు బయలుపర్చబడుట యైయున్నది, మరియు ఆయన వాక్యమైయున్నాడు. వాక్యము బయలు పర్చబడినపుడు, అది దానికై అది వ్యక్తపర్చుకొంటుంది. చూడండి? అదే యేసుక్రీస్తు పట్ల దేవుని యొక్క ఉద్దేశ్యమై యున్నది అది తన్ను తాను వ్యక్తపర్చుకొనుట యైయున్నది. మరియు మరణము ద్వారా ఆయన నియమమును నెరవేర్చుట యైయున్నది. (రోమా 8:1-4) క్రీస్తు, దేవుడు, ఆ ప్రకారము దేవుని యొక్క వాక్యమును మాత్రమే నమ్మే మహిమకరమైన వధువును, తనకొరకు తిరిగి విమోచించుకొనుటకు, శరీరములో పాపమును శిక్షించుటకు, ఆయన శరీరములో చనిపోయాడు. మనిషి యొక్క మానసికమైన



ఆలోచన కొరకు, హవ్వచేసినట్లుగా దానిని మార్పిడి చేయుటకాదు. నీవు దానిని చూస్తావా? అదే క్రీస్తు యొక్క ఉద్దేశ్యమైయున్నది. అదే దేవుని యొక్క ఉద్ధేశ్యమై యున్నది. క్రొత్త జన్మ దానిని బయలుపర్చుతుంది. (21)

ఇప్పుడు ఎందుకు అక్కడ రెండు ద్రాక్షావల్లులు వున్నచో మనం చూడగలం, ఒకటి నిజమైనది. మరొకటి అబద్ధమైనది. ఇప్పుడు అబ్రహాము ఎందుచేత ఇద్దరు కుమారులను కలిగియుండెనో మనము చూడగలం, ఒకడు శరీరానుసారి (అతడు ఇస్సాకును హింసించాడు) మరియు మరొకడు వాగ్ధానం ప్రకారం పుట్టాడు. (గలతీ. 4:21-31; రోమా 9:6-13) ఇప్పుడు ఒకే తల్లిదండ్రుల నుండి ఎలా ఇద్దరు కుర్రవాళ్లు బయటకు వచ్చియున్నారో మనం చూడగలం, ఒకడు దేవుని కార్యములను ప్రేమించుచు ఎరిగియున్నాడు. మరొకడు అదే సత్యమును ఎక్కువ ఎరిగినవాడై యున్నాడు, కానీ అదే ఆత్మ గలవాడు కాదు, మరియు అందుచేత ఎన్నుకొనబడిన పిల్లవాడిని అతడు హింసించాడు. దుర్భీజుడుగ వుండుట కొరకు దేవుడతడిని దుర్భీజుడుగా చేయలేదు. కానీ ఎన్నుకొనబడినవాని కొరకు అతడు దుర్భీజునిగా చేయబడ్డాడు. ఎన్నుకొనబడినవాడు ఎన్నుకొనబడినవారుని హింసించలేదు, ఎన్నుకొనబడినవాడు ఎన్నుకొనబడిన వానికి హింసచేయలేదు. అది దుర్భీజులే. ఎన్నుకొనబడిన వారిని నాశనము చేసి హింసింతురు. ఓ! ఆ దుర్బీజులు భక్తిగలవారై యున్నారు. వారు చురుకైనవారు. వారు కయీను సంతానపువారు, సర్ప సంతానపు వారు. వారు వారి బాబేలులను నిర్మిస్తారు.

వారు వారి పట్టణమును నిర్మిస్తారు. వారు రాజ్యములను నిర్మిస్తారు. మరియు ఎల్లవేళలా దేవునికి (ప్రార్ధన చేస్తూనే ఆ కార్యము చేస్తారు (తె॥త॥ దారుడు) వారు నిజమైన విత్తనాన్ని ద్వేషిస్తారు మరియు వారు చేయగలిగిందల్లా వారిపట్ల చేస్తారు. (ప్రభువు నామములో సహితము) దేవుని చేత ఎన్నుకొనబడిన వారిని నాశనము చేస్తారు. అయితే వారు అవసరమై యున్నారు. గోధుమనకు పొట్టు ఏమైయున్నది. పొట్టు లేనిదే గోధుమ లేదు. కానీ అంతములో పొట్టుకి ఏమి సంభవిస్తుంది.? అది ఆరని అగ్నితో దహించబడుతుంది. కానీ గోధుమలు? గోధుమలు ఎక్కడున్నవి? అవి ఆయన కొట్టులోనికి పోగుచేయబడినవి. ఆయన ఎక్కడున్నాడో అవి అక్కడే వున్నాయి (మత్తయి 13:24-30)

Reference:

[1] “The Greatest Battle Ever Fought” (62-0311), par. 52-54
[2] “The Third Exodus” (63-0630M), par. 154-159
[3] “Christ Is Revealed In His Own Word” (65-0822), par. 159
[4] “ Just One More Time, Lord” (63-0120E), par. 80
[5] “God Provided a Lamb” (56-0614), par. E14
[6] “Why Are People So Tossed About” (56-0101), pg. 11-12, 17-18
[7] “The Communion” (57-0418), par. 27-28
[8] “Faith In Action” (55-0807A), par. E34
[9] “Pride” (55-0807A), par. E10
[10] “The Power of God” (55-1006E), par. E17-E18
[11] “Discernment of Spirit” (60-0308), par. 101
[12] “Jesus Christ the same yesterday, Today and Forever” (61-0516A), par. E39
[13] “The Impersonation of Christianity” (57-0120M), par. 72-73
[14] “Corinthians, Book of Correction” (57-0414), par. E19
[15] “Looking At The Unseen” (59-0410), par. E36
[16] “Broken Cisterns” (65-0123), par. E17
[17] “The Unity of One God in the One Church” (58-122-E), par. 80-82
[18] “The Approach to God” (55-0123A), par. E17
[19] “Fellowship By Redemption” (55-0403), par. 94
[20] “The Word Became Flesh, India Trip Report” (54-1003M), par. 180-182
[21] “Christ Is the Mystery of God Revealed” (63-0728), par. 233-236
[22] “Laodicean Church Age”, Church Age Book pg. 359

---

Spiritual Building-Stone No. 76 (new 2018) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friedenstr. 69, D-75328 Schomberg, Germany WWW.biblebelievers. de, Fax:(+49) 72 35 33 06

---

There’s coming one with a Message that’s Straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predes- ““tinated seed of God has heard It. (Bro. Branham in “Conduct-Order-Doctrine”. page. 724)